తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
19 జులై 2024
పేజీలు : 08



# బడిపిల్లల దౌర్భాగ్యమో..! అధికారుల నిర్లక్ష్యమో..!

## - నిండా మునిగిన ప్రభుత్వ పాఠశాల

చంద్రుగొండ జులై 18( జనంసాక్షి ):
పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసే పాఠశాలల మనుగడ ప్రశ్నార్ధకమైతే..? ఆ బడిలో చదివే విద్యార్థులు ఏమవుతారో ఎలా మారుతారో అధికారులలే చెప్పాలి. చుట్టూ వరద నీటి వలయంలో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా నేర్పుతారో విద్యాశాఖ ఒకింత ఆలోచన చేయాలి. ఈనాటిది కాని సమస్య ఎన్నాళ్లకు పరిష్కరిస్తారో వారికి వారే ప్రశ్నించుకోవాలి. ఒకటి కాదు రెండు కాదు ఏండ్ల తరబడి వర్షాకాలంలో ఎదురయ్యే సుదీర్ఘ సమస్యకు చెక్ పెట్టే ఆలోచన చెయ్యకపోవడం నిజంగా బడి పిల్లల దౌర్భాగ్యమో... అధికారుల నిర్లక్ష్యమో.. అర్థం కాని పరిస్థితి, మండల కేంద్రమైన చంద్రుగొండ ప్రధాన సెంటర్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల అవస్థలను పట్టించుకునే నాధుడు కురువయ్యారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువులున్నాయేమో కానీ సౌకర్యాల విషయంలో మాత్రం పచ్చి అబద్ధమనే చెప్పాలి. ఏటా కురుస్తున్న వర్షాలకు చిన్నపాటి చెరువును తలపించేలా బడి ఆవరణం నిండా మునిగి ఉంటే ఆ నీటిలో దిగి విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లి మనశ్శాంతిగా కూర్చో గలగా.. చదవగలరా..? పాఠశాల చుట్టూ ఉన్న ప్రాంతం మెరుకలో ఉండడం తో రోజుల తరబడి వరద నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు చేరి విష జ్వరాల భారీన




పడతారని తల్లిదండ్రులు భయాన్ని వ్యక్తం చేస్తున్న కనీసం అధికారులు కాదు కదా నాయకులు ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపలేకపోతున్నారు. మనిషి తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదనే మాటలు పుస్తకాలకే పరిమితమయ్యాయి తప్ప ఆచరణలో సాధ్యపడదని పాఠశాల దుస్థితి స్పష్టం చేస్తుంది. జిల్లా కలెక్టర్ ఒకసారి ఈ పాఠశాలను సందర్శించి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదనే అభిప్రాయాలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు సైతం తమ బడిని బాగు చేయాలని జిల్లా విద్యాశాఖను, నియోజకవర్గ ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు.



# సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా జరగాలి..

## - భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

## - మండలంలో విస్తృత పర్యటన

చంద్రుగొండ జులై 18(జనంసాక్షి ):
సంక్షేమ పథకాల అమలు తీరు పారదర్శకంగా జరగాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. గురువారం మండలంలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో గృహ జ్యోతి పథకం లో తప్పులను సరి చేసే విధానాన్ని పరిశీలించారు. సరిచేసే ప్రక్రియను ఎంపీడీవో అశోక్ కలెక్టర్ కు వివరించారు. సీజనల్ విషజ్వరాల పై అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ కనకం తనుజా ను ఆదేశించారు. దామరచర్ల, అయ్యన్నపాలెం గ్రామాల లో గృహజ్యోతి పథకంలో జీరో కరెంటు బిల్లు పొందుతున్న లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సబ్సిడీ అకౌంట్లలో కొంతమందికే పడుతుందని తెలుసుకొని అసహనం వ్యక్తం చేశారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుండి జూలూరుపాడు రోడ్డుకు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా ఆర్ ఎన్ బి అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చూస్తానన్నారు. డ్రైనేజీ నిర్మాణం వల్ల కలిగే నష్టాన్ని తెలుసుకొని నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో అశోక్, తహసిల్దార్ సత్యవతి, ఏ పీ ఓ సంతోష్, రామచంద్రరావు, ఎంఈఓ సత్యనారాయణ, పంచాయతీరాజ్ శాఖ డీ సత్యనారాయణ, జడ్పిటిసి వెంకటరెడ్డి, ఎంపీటీసీ దారా బాబు, మండల నాయకులు కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, తుమ్మలపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లల జీవితాలకు భరోసా
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



2



# 58 వ డివిజన్ లో పర్యటించిన మేయర్

ఖమ్మం, (జనంసాక్షి):
స్థానిక 58వ డివిజన్ నందు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పర్యటించారు. 58 వ డివిజన్, రాపర్తి నగర్ -2, విద్యానగర్, గాయత్రీ నగర్, బీసీ కాలనీ, ప్రాంతలలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ లేని కారణముగా, నీరు నిల్వ ఉండి దోమలతో ఇబ్బందులు ఉన్నాయని, విద్యానగర్లో వర్షకాలం రాక పోకలకు చాలా ఇబ్బందులు గురవుతున్నామని, డ్రైనేజ్, C.C. రోడ్డు ఏర్పాటు చేయలని స్థానికులు కోరారు. త్వరలోనే సమస్యలను పరిస్కారించాలని ఇంజినీర్ అధికారులను మేయర్ ఆదేశించినారు. ఈ పర్యటన లో వారి తోపాటు సహాయ కమిషనర్ సంపత్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, యస్. ఐ. షేక్ బాబు, ఎన్విరాన్మెంట్ ఏ. ఇ. శ్రీనివాస్,డివిజన్ నాయకులు నల్లమల వేణు, సింహారెడ్డి,ఉపేందర్ రెడ్డి, బీసీ కాలనీ సిపిఐ నాయకులు బోడ వీరన్న, పొట్ల వెంకట్, ఏ.ప్రభాకర్, ఎలమద్ది శ్రీనివాసరావు, తదితరులు వున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం చారిత్రక నిర్ణయం.. 9

# కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లల జీవితాలకు భరోసా

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

### 160 మంది లబ్దిదారులకు 1.60కోట్ల విలువగల చెక్కులు పంపిణి



జనం సాక్షి బ్యూరో భద్రాద్రి కొత్తగూడెం జూలై 17:

పేద కుటుంబాలకు, పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసా అని, ఈ పథకం వారిలో మనోధైర్యాన్ని కల్పిస్తుందని, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం అమలులో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో ఎంపికైన 160 లబ్దిదారులకు రూ.1,60,18,560ల విలువగల చెక్కులను గురువారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి తులం బంగారం కూడా అందించే చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తులో ఉన్న లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 46మంది లబ్దిదారులకు, కొత్తగూడెం మండలంలో 76 మందికి, చుంచుపల్లి మండలంలో 30 మందికి, సుజాతనగర్ మండలంలో 8 మందికి ఈ పథకం మంజూరైనట్లు వివరించారు ..ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ , సీపీఐ జిల్లా కార్యదర్శి చుంచుపల్లి తహసిల్దార్, కొత్తగూడెం తహసీల్దార్లు కృష్ణ, దొడ్డ పుల్లయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సుజాత నగర్, చుంచుపల్లి, లక్ష్మీ దేవి పల్లి ఎంపీపీలు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ ధర్మారాజు, వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సంబురాలు



టేకులపల్లి, జూలై 18 (జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగ ప్రవేశ పెట్టిన రైతు ఋణమాఫీ పథకం గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలపాడు క్రాస్ రోడ్ లోని రైతు వేదికలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లోని తుక్కుగూడ బహిరంగ సభల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజం చేశారని రైతులకు రెండు లక్షల లోపు బ్యాంకులో ఉన్న రుణాన్ని మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని రైతులు సంబరాలు మునిగి తేలుతున్నారని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని. ఇంతటి ఆనందాన్ని రైతులకు ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లో మండల రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎన్ అన్నపూర్ణ, బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, ఎంపీపీ భూక్య మౌనిక, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటీసీలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బండ్ల రజిని, భూక్య చంద్రకళ, మాజీ సర్పంచులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# మద్యం అమ్మొద్దు.. బెల్ట్ షాపులు రద్దు చేయాలి..

## కార్యదర్శి కి వినతి పత్రం అందించిన మహిళా సమైక్య..



కరకగూడెం, (జనంసాక్షి):

మండలంలోని చిరుమల్ల గ్రామపంచాయతీ పరిధిలో గల 8 గ్రామాలలో మద్యం అమ్మకాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని మహిళా సమైక్య సభ్యులు కార్యదర్శి రామకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా పిచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా ని యువకులు ముసలివారు బాగా చెడిపోతున్నారని గ్రామ పంచాయతీ లో తీర్మానం చేసి బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకపు దారులను మూసి వేయించాలని లేనిపక్షంలో అన్ని పంచాయతీలలో మహిళలు వచ్చి దాడులకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అట్టి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం.: ఎమ్మెల్యే పాయం..

## -రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

## -సంబురాలు జరుపుకున్న రైతన్నలు...

పినపాక, జులై 18(జనం సాక్షి):

పినపాక నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాధం, స్థానిక నాయకులు, మండల రైతులతో ర్యాలీ గా కదిలి పినపాక మండల రైతు వేదిక నందు మండల రైతులు, అధికారులు, స్థానిక నేతలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. అనంతరం రైతు వేదిక నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులకు దేశ చరిత్రలోనే మరుపురాని రోజు అని ఏక కాలంలో 30 వేల కోట్ల పై చిలుకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. గత పది ఏళ్లుగా రుణమాఫీ కాక ఇబ్బందులు పడ్డ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల్లోనే మాఫీ చేసి ప్రజా మన్ననలు పొందిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు, మండల నాయకులు, స్థానిక నేతలు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ కళాశాలలో నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం





మణుగూరు జూలై 18 (జనంసాక్షి):

చెడు మార్గంలో వెళ్తే జీవితంలో ఏది సాదించలేము కష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని మణుగూరు సబ్ డివిజన్ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు.గురువారం మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ నేరాలు ,డ్రగ్స్ , నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థి దశలో చెడు అలవాట్లకు బానిస కాకూడదు. ఏ వ్యక్తి అయినా కష్టపడితేనే ఫలితం ఉంటుంది. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించాలన్న ఆశతో అడ్డదారిలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇలాంటి నిర్ణయాలు మీ జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే తప్పు చేస్తున్నామని అభద్రత భావం మీలో కలుగుతుంది. చెడు అలవాట్లకు బానిస కాకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్నాను. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మేడా ప్రసాద్,ఎస్సై రంజిత్.. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో తప్పుల సవరణ అవకాశం..



చింతపల్లి జూలై 18(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల్లో జరిగిన తప్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందనిఎంపీడీవో సి సుజాత తెలిపారు.. జనవరి మాసంలో ఆరు గ్యారంటీల కోసంప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం విధితం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిన ప్రజా పాలన కార్యక్రమాన్నికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఆరు గ్యారంటీలకు సంబంధించిన అర్జీలను ప్రజల నుండి అధికారులు తీసుకున్నారు. అయితే దరఖాస్తు ఫారాలను పూరించడంలో పలు తప్పులు జరిగాయని లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడం కొరకు . ప్రస్తుతం గృహజ్యోతి పథ కం , ఎల్పిజి గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరు కావడం కొరకు దరఖాస్తులు సక్రమంగా పూరించనికారణంగాఈ ఈ యొక్క పథకాలు అమలు కావడం లేదు. దీన్ని దృష్టిలో. ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తుల సవరణలకు ఒక అవకాశం కల్పించింది. ఇందులోభాగంగా మండల పరిషత్, కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశామని. మండల ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినిగించుకోవాలని ఆమె ప్రజలకు తెలియజేశారు.




## గంజాయి డ్రగ్స్ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్సై పెరిక రవీందర్

### ర్యాలీ తీస్తున్న ఎస్ఐ పెరిక రవీందర్

పెన్ పహాడ్, జూలై 18 (జనం సాక్షి) :
పెన్ పహాడ్ మండలంలో గంజాయి డ్రగ్స్ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పెరిక రవీందర్ అన్నారు, మండల కేంద్రంలో మారకద్రవ్య ల నియంత్రణపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనె లక్ష్యంగా యువత, విద్యార్థులు, భాగస్వాములు కావాలన్నారు, అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి పాఠశాలలో అవగాహన కల్పించారు, గంజాయి మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు, ప్రధానంగా గంజాయి సాగు, వినియోగం, రవాణాకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని, తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు, గంజాయి డ్రగ్స్ వినియోగం, రవాణాపై లేదా మీ చుట్టుపక్కల లేదా మీ గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే, మీకేమైనా అనుమానం కలిగితే మీ ఉపాధ్యాయులకు గాని, పోలీస్ లకు గాని సమాచారం అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ ఒగ్గు సోమన్న, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకటనారాయణ, రవి నాయక్, రామాంజనేయులు, ప్రవీణ్, సాయి, నగేష్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, రాములు, రవికుమార్, పవిత్ర, పద్మ, సంధ్యారాణి, రాజ్యలక్ష్మి, నాగమణి, విజయ కుమారి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.మోతె మండలం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ తో కలసి 14 గ్రామాలకు చెందిన 66 మంది మహిళలకు రూ.100116 చొప్పున రూ.6607656 గల చెక్కులను అందజేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పేదింటి అడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మీ చెక్కులు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని , నియోజక వర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు అందజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహాశీల్దార్ సంఘ మిత్ర, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ కార్డులు ఇవ్వాలి. సిపిఐ

చిట్యాల జూలై 18(జనం సాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ చిట్యాల పట్టణ శాఖ కార్యవర్గ సమావేశం గురువారం నాడు జరిగింది. ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి రేషన్ కార్డులు ఇవ్వకపోవడం మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. చిట్యాల పట్టణంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను పేద ప్రజలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు . చిట్యాల పట్టణంలో పోతరాజు కుంటను ఆక్రమణ నుండి కాపాడి, కుంటను మరమ్మతులు చేపట్టాలని చేయాలని ఆయన కోరారు . ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఏం డి.అక్బర్ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, పట్టణ నాయకులు బొలుగూరి లింగయ్య, దామనూరు అంజయ్య, గుండాల సత్తయ్య బాల్ రెడ్డి, రావుల వెంకన్న,లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల జూలై 18(జనం సాక్షి):
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఐదు లక్షల రూపాయల విలువ గల పలు సి.సి రోడ్డుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,కందిమల్ల శిశుపాల్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రఘుమారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి,గంట్ల రవి పొట్లపల్లి సురేష్ నూతి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతి తిర్మలేష్ ఈరటి మహేష్ మైల మల్లేష్ లింగస్వామి సైదులు శ్రీను కుషాల్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ రాజు వివిధ మండల మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



పెన్ పహాడ్ జూలై 18 (జనం సాక్షి) :
మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దొంగ యుగేందర్, మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోట్ల నిధులు కేటాయించి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మహా నాయకుడు జగదీష్ రెడ్డిఅని అన్నారు, అభివృద్ధి ప్రదాత జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు, ఇలాంటి పుట్టినరోజులు కార్యక్రమాలు జగదీష్ రెడ్డి కలకాలం జరుపుకోవాలని కోరారు, అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పంపిణీ చేశారు, అదేవిధంగా ఆయన పుట్టినరోజు ను పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, నాయకులు పొదిల నాగార్జున, నల్లపు శ్రీనివాస్, ఊరుకొండ రాధాకృష్ణ, బాదే ధర్మయ్య, బిట్టు నాగేశ్వరరావు, మీసాల దేవయ్య, లక్కపాక నరసయ్య, జగన్, పాల్వాయి సతీష్, భూక్య సురేందర్, గోకని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు...

# పోలీస్ బెటాలియన్ కు మా భూములు కేటాయించొద్దు..

## -తహసిల్దార్ కార్యాలయం ముందు 255 సర్వేనెంబర్ భూబాధితుల ధర్నా.

## -ధర్నాలో పాల్గొన్న సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ పార్టీలు..



సంస్థాన్ నారాయణపురం, జూలై 18, జనం సాక్షి.

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 255 సర్వేనెంబర్ భూములను పోలీస్ బెటాలియన్ కు కేటాయించవద్దని భూ బాధితులు, అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు భూ బాధితులు ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ నేతలు పాల్గొని మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా 130 కుటుంబాల కు చెందిన పేదలు 255 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తూ పశువులు గొర్రెలు, మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పూర్తిగా రాళ్లు రప్పల తో నిండిన ఈ ఎర్రమట్టి గుట్టను పేదలు ఏళ్ల తరబడి చదువులు చేసి వ్యవసాయ యోగ్యంగా మార్చుకున్నారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు పాలకులు కొందరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని మరికొందరికి ఇవ్వలేదని ఆరోపించారు. పాసుబుక్కుల కోసమే ఈ భూమిని అధికారులు పలుమార్లు సర్వే చేయించారన్నారు. సర్వే చేసిన వెంటనే పాసుబుక్కులు అందిస్తే పేదలు సంతోషించేవారు అని తెలిపారు. కానీ అవినీతి అధికారులు, రాజకీయ నాయకులు కలిసి ఈ భూములను పేదలకు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదలు సాగు చేసుకుంటున్న ఈ భూములను ఇటీవల ప్రభుత్వం పోలీస్ బెటాలియన్ కు ఇవ్వడానికి సిద్ధం అవుతోంది అని ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు పోలీస్ అధికారులు ఈ ప్రాంతాన్ని పర్యటించి రెవెన్యూ అధికారుల నుంచి వివరాలు సేకరించారని తెలిపారు. పోలీస్ బెటాలియన్ ఏర్పాటుకు ఎవరు కూడా వ్యతిరేకం కాదని, కానీ ఈ ప్రాంతంలో కాకుండా రాచకొండ కానీ, ఇతర ప్రాంతాలలో కానీ ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పేదల వైపు నిలబడాలని, పోలీస్ బెటాలియన్ ను ఇతర ప్రాంతాలకు మార్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులతో పాటు అఖిలపక్షం నాయకులు పోరాటాలకు సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పట్టణ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సిపిఎం జిల్లా నాయకుడు గుంటూరు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దూడ యాది రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, గ్రామ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ఎడ్ల సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య, భూ బాధితులు మెగావత్ నరసింహ నాయక్, నేనావత్ లక్ష్మణ్, చిలువేరు పెంటయ్య, చిలువేరు నరసింహ, చెలివేరు నారాయణ, చెలివేరు సత్తయ్య, ఉబ్బు రాములు, నేనా వత్ రవి, చిలువేరు కృష్ణయ్య, చిలువేరు రాములు, బొమ్మగోని రమేష్, జంగయ్య ,వెంకటేశం, ముత్యాలు, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దారు కృష్ణకు వినతిపత్రం అందజేశారు.



# గుర్రంపోడు మండలంలో పిఆర్టియు టీఎస్ సభ్యత్వ నమోదు

**కొండమల్లేపల్లి జూలై 18 జనం సాక్షి :**

పి ఆ ర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం గుర్రంపోడు మండలంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రవణ్ కుమార్ మొదటి సభ్యత్వాన్ని మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన కిరణ్ కుమార్ దేవరకొండ మండల మాజీ అధ్యక్షుడు, తిరుమల రావు పిఎ పల్లి మండల మాజీ ప్రధాన కార్యదర్శి లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమస్యల సాధనలో పి ఆర్ టి యు టి ఎస్ ముందుంటది అని తెలిపారు పి ఆర్ టి యు సంఘం కృషి వలననే బదిలీలు ప్రమోషన్లు సాధ్యం అయ్యాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను కూడా త్వరలోనే సంఘం పరిష్కరిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాశం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బోయినపల్లి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నామిని శ్రీనివాస్, జిల్లా నాయకుడు గౌస్, రాష్ట్ర కార్యదర్శిభీషణ్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణయ్య, త్రివేణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

## - పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

## - పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి



మునగాల, జూలై 18(జనంసాక్షి):

విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యునే అని జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు. మునగాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో నూతన విద్యార్థులకు గురువారం విప్లవ స్వాగతం పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, నూతనంగా పాఠశాల, కళాశాలకు వస్తున్న విద్యార్థులకు స్వాగతం చెబుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థులు హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు అని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారన్నారు. గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు నేటి వరకు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, హాస్టల్, కాలేజీ, స్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలకు గురుకుల సౌకర్యాలు కల్పించి ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచి, స్కావెంజర్లను నియమించాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 25%శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకురాలు సంధ్య, శైలజ, వెన్నెల, మానస, పవన్, వినయ్, మహేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణమాఫీ చేయడం సాహసోపేతమైన నిర్ణయం..

## - ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపురం జులై 18 జనం సాక్షి.

బ్యాంకుల్లో క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం సాహో సపేతమైన నిర్ణయం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఏకకాలంలో రైతుల రుణాలను ముఖ్యమంత్రి మాఫీ చేస్తామంటే ప్రతిపక్ష పార్టీలు హేళన చేశాయని అన్నారు. ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి ముందుగానే రైతుల ఖాతాలో రుణమాఫీ డబ్బులు వేసి మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటిసారి నాలుగు విడతలుగా చేసిన రుణమాఫీ వడ్డీలకు సరిపోలేదని చెప్పారు. రెండవసారి ఏర్పడ్డ కెసిఆర్ ప్రభుత్వంలో సగం మందికి రైతులకు పైగా మాఫీ చేయలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ ని చేయని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఏకకాలంలో లక్ష రూపాయల లోపు ఉన్న 11 లక్షల పైగా రైతులకు మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

# సీనియర్ విద్యార్థుల సలహాలతో చదువులో రాణించాలి:ఎన్ఆర్ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి

కోదాడ,జనంసాక్షి: జూనియర్ కాలేజీలలో కొత్తగా చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి,వారితో స్నేహభావంతో మెలగాలని కోదాడ ఎన్.ఆర్.ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు.కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో గురువారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పార్టీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా కాలేజీ లో చేరే విద్యార్థుల్లో కాలేజీ పట్ల వున్న భయాందోళనలు తొలగించేందుకు,వారు కాలేజీ వాతావరణానికి అలవాటు పడేందుకు వెల్కమ్ పార్టీలు ఉపయోగపడతాయన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు విద్యా స్ఫూర్తిని అందించాలని,జూనియర్ విద్యార్థులు సీనియర్ల సలహాలు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు.సీనియర్,జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కాలేజ్ కు మంచి పేరు తేవాలని కోరారు.అనంతరం కాలేజ్ కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి,కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ.వీ.పలువురు అధ్యాపకులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# వివిధ రకాల పుష్పాలతో దీక్షపరులు,, భక్తులచే ఊరేగింపు

ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వర ప్రధాత షిర్డీసాయి మందిరంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా గురువారం ఉదయం వివిధ రకాల పుష్పాలతో దీక్షపరులు మరియు భక్తులచే ఆలయం ప్రాంగణం నుండి ఊరేగింపుగా బయలుదేరి గాంధీచౌక్ , పీఎస్ఆర్ రోడ్డు , పొట్టి శ్రీరాములు రోడ్ మీదుగా మళ్లీ ఆలయానికి చేరుకుని సాయినాధ్ స్వామి వారికి పుష్పాలతో “అర్చన, అభిషేకం చేశారు . అనంతరం పల్లకి సేవ” తదుపరి మహిళలచే ప్రత్యేక హారతులు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు , గరికపాటి వెంకట్రావు , చెరుకూరి కృష్ణమూర్తి , డాక్టర్ ఇంద్ర , వేగ్గలం శ్రీను , పొట్టి ప్రసాద్ , కాకరపర్తి సూరి , భజన నాగేశ్వరరావు మరియు అనేకమంది సాయినాధుని భక్తులు , సభ్యులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

కరకగూడెం ,(జనంసాక్షి):
విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలం లో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని అనంతారం పంచాయితీ కొత్తూరు గ్రామానికి చెందిన ఇర్ప సాకేత్ 27 సంవత్సరాలు అనే యువకుడు పద్మాపురం పంచాయితీ మొగిలితోగు గ్రామ సమీపంలోని ఒక రైతుకు చెందిన మోటార్ పనుల నిమిత్తం పనులకు వచ్చిన సాకేత్ ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడే క్రింద పడటంతో, అక్కడ నుంచి 108 వాహనంలో కరకగూడెం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి సాకేత్ అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు మణుగూరు ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

# రాయల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



టేకులపల్లి, జులై 18 (జనంసాక్షి):
సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ రాయల చంద్ర శేఖర్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరంలోటని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీష్ అన్నారు. ఆయనకు విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విద్యార్థి ఉద్యమం నుండి నేటి రైతాంగ పోరాటాల వరకు అనేక ఉద్యమాలకు నాయకత్వం ఊహిస్తూ తనదైన శైలిలో ప్రజా ఉద్యమాలకు పోరాటాలు నిర్వహించిన నాయకుడన్నారు. పార్టీ నిర్మాణం పై పట్టు ఉన్న లీడర్గా ఎన్నో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాల నిర్వహించారన్నారు. కుటుంబం మొత్తం ఒక్కొకరిగా రాలిపోతున్న గుండె ధైర్యంతో నిలబడ్డ ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిరంతరముగా నిర్వహిస్తూ ప్రజా నాయకుడిగా ఆకస్మికంగా మృతి చెందడం ప్రజా ఉద్యమాలకు తీరంలోని అన్నారు. చంద్రశేఖరన్న మరణం చాలా బాధాకరంమని, వారి కుటుంబా నికి,ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అన్నారు.



# మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం

## - మునగాల సీఐ బి. రామకృష్ణారెడ్డి

మునగాల, జులై 18(జనంసాక్షి):
మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని మునగాల సీఐ బి. రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం మాదకద్రవ్యాల రవాణా, సరఫరా, వినియోగం, వాటికి సంబంధించిన నేరాలపై మునగాల సిఐ రామకృష్ణారెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా ఎక్కువైందని, అనేకమంది విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులు కాకుండా ఆరోగ్యవంతమైన జీవితంపై ఆశలు పెంచుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తామని, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పి, డ్రగ్స్‌కు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి ఈశ్వరి, అధ్యాపక బృందం నాగేశ్వరరావు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు సంఘం

# కార్యదర్శిగా మహేష్ నియామకం.

అనంతగిరి, జనం సాక్షి:
జై తెలంగాణ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ జై భారత్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన గాద మహేష్ ను గురువారం జాతీయ కమిటీ సభ్యులు డి వెంకటేశ్వరరావు నియమించారు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టుగా తెలిపారు .రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు డి నాగత్నం చేతుల మీద మహేష్ నియామక పత్రం అందుకున్నారు . ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... తెలంగాణలో ఈ ఆర్టిఐ 2005 చట్టంపై సమావేశం ఏర్పాటు చేసి త్వరలో అవగాహన సదస్సు నిర్వహిస్తా అని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కనకపుడి వెంకటేశ్వరరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గాదె సాయి పాల్గొన్నారు.



# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు

**- విమలక్క, పావెల్ కి ప్రగాఢ సంతాపం..**

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత గౌని..**

బూర్గంపహాడ్ జులై 18 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేత గౌని నాగేశ్వరరావు విప్లవజోహార్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి రాష్ట్ర నేత, నేటి ప్రజా పంద రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ హఠాన్మరణం ఉద్యమానికి తీరని లోటని, 1975లో విద్యార్థి ఉద్యమా లలో అడుగుపెట్టిన కామ్రేడ్ రాయల్ చంద్రశేఖర్ ఎన్నో విద్యార్థి, రైతాంగ, ప్రజా ఉద్యమాలను నిర్మించి పటిష్టమైన నిర్మాణానికి పునాదిగా నిలిచారన్నారు. వారి కుటుంబం మొత్తం విప్లవోద్యమా నికి అంకితమయ్యారని, అశ్వ రావుపేట, సత్తుపల్లి, ఇల్లెందు దళంలో తిరిగి ఆదివాసి గిరిజనలకు పోడు భూములు పంచిపెట్టారన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న ఢిల్లీలో జరిగిన రైతాంగ పోరాటంలో ఎస్కేయం జాతీయ కమిటీ సభ్యుడిగా ఉమ్మడి న్యూడెమోక్రసీ తరపున ఎన్నికయి నేటి వరకు కొనసాగు తున్నారని, ఈ రాష్ట్రంలో ఎన్నో రైతన్న ఉద్యమాలకి నాయకత్వం వహిం చారన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న గతి తార్కిక భౌతిక వాదం క్లాస్‌ను చాలా చక్కగా వివరించే వారన్నారు.
ఎన్నో ఆటుపోట్లను, నిర్బం ధాలని, అరెస్టులను ఎదుర్కొని నిల దొక్కుకుని, ఉద్యమంలో నిలబడ్డారన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న అక స్మాత్తుగా రైలు ప్రమాదంలో మరణించా రంటే నమ్మలేకుండా ఉన్నామని, కామ్రేడ్ మరణం తీరని లోటని, మరిచినా మరుపు రాని గుణం ఆయనదన్నారు. కామ్రేడ్ చంద్రశేఖరన్న సతీమణి విమలక్కకు, వారి కుమారుడు పావెల్‌కు, వారి కుటుంబా నికి ప్రగాఢ సంతాపం సానుభూతి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కమిటీ తరపున తెలియ జేస్తున్నామన్నారు.

# పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు ప్రారంభించిన లోక్యా నాయక్

**సభ్యత్వాన్ని స్వీకరించి ప్రోత్సహించాలని పిలుపు**

**ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల సాధనకై, పాఠశాల ప్రతిష్టలను అభివృద్ధికి తోడ్పాటు... పి ఆర్ టి యు టి ఎస్ సంఘం**



దేవరకొండ జనం సాక్షి జులై 18
పిఆర్టియు టీఎస్ సభ్యత్వ నమోదు ఒక వరం లాంటిదని, ప్రతి ఉపాధ్యాయులు సభ్యత్వం తీసుకోవాలని పిఆర్టియు దేవరకొండ మండల అధ్యక్షులు కొర్ర లోక్యా నాయక్ అన్నారు. పి ఆర్ టి యు పి ఎస్ రాష్ట్ర పిలుపుమేరకు జిల్లా అనుమతితో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సభ్యత్వ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మొదటగా పాఠశాల ప్రిన్సిపాల్ చేరుపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేసి మాట్లాడుతూ సంఘం చేసిన కృషిని వివరిస్తూ సభ్యత్వం స్వీకరించాల్సిందిగా, ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పిఆర్టియు టీఎస్ సంఘం ఉపాధ్యాయుల,విద్యారంగ సమస్యల సాధనకై ముందుండి పాఠశాల ప్రతిష్టలను, అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పెద్దన్న, నాగరాజు, శ్రీపతిరావు, వినోద్ కుమార్, కళ్యాణి, ఆర్ పి నాయక్, నాగవాణి, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, గిరి,శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలుతోనే పార్టీలో చేరికలు -మాజీ మంత్రి ఆర్డీఆర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు హామీని ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో ఆత్మకూర్(ఎస్) మండలంలోని మంగలి తండా మాజీ సర్పంచ్ బానావత్ నాగరాజుతో పాటు 50 మంది కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు.రాహుల్ గాంధీ సూచనతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంతో అన్నదాతలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, మద్ది సుధాకర్ రెడ్డి, ఎలిమినేటి రమేష్, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, తన్నీరు చిన్న నరసయ్య, దవుడ, రామ్మూర్తి, కాలు,నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి..



చింతపల్లి జూలై 18(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ నుండి రైతు వేదిక వరకు రైతులు సంబరాలు జరుపుకున్నారు.. రైతు వేదికలో రైతులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు .రైతులతో , వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ పట్ల రైతులకు ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో రూ.లక్షలోపు రుణాలు తీసుకున్న రైతుల రుణాలు మాఫీ అయ్యాయి. వారి రుణ ఖాతాల్లో డబ్బులు జమ చేసింది రేవంత్ సర్కార్. రాష్ట్రంలో రూ.లక్షలోపు రుణాలు ఉన్న 11 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. దీంతో కాంగ్రెస్ నేతలు, రైతులు సంబరాలు చేసుకుంటున్నారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రేవంత్ సర్కార్ రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించింది. రూ.లక్ష వరకు రుణం ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ మొత్తం జమ చేసింది. లక్ష లోపు రుణాల మాఫీ కోసం ప్రభుత్వం రూ. 6 వేల కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 11 లక్షల మంది రైతులకు లక్షలోపు రుణాలున్నాయి. దీంతో వీరందరి రుణాలు ఇప్పుడు మాఫీ కానున్నాయి. ఆగస్టు మొదటి వారంలో రూ.లక్షన్నర లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. ఆ తర్వాత రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయనుంది. ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ మొత్తాన్ని ప్రభుత్వం పూర్తి చేయనుంది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, ఎరుకల గౌడ్, దొంతం సంజీవ రెడ్డి, లింగంపల్లి వెంకటయ్య,రవీందర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారులు, ప్రజా పతి నిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## దేవరకొండ విశ్రాంత ఉద్యోగుల దానగుణం

దేవరకొండ జనం సాక్షి జూలై 18
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యులు స్థానిక బీద కుటుంబాలవారికి పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా సహాయం చేయడం సంతోషకరం అని అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య అన్నారు. గురువారం జూలూరు ఈశ్వరయ్య రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి పుట్టినరోజు సందర్భంగా హరిజనవాడ బీద కుటుంబంనకు 25 కిలోల బియ్యం, నిత్యఅవసరం సరుకులు అందజేసారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం పెద్దలు మంచి, మంచి కార్యక్రమాలు చేపట్టి మాకు ఆనందాన్ని కలిగిస్తున్నారని,.సహాయం పొందిన వారు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు మునిని వీరయ్య, చారి, లక్ష్మనాచారి, మల్లయ్య, వనం నర్సింహా తదితరులు పాలుగోన్నారు




### రైతులకు రుణమాఫీ చేస్తునందుకు హర్షం వ్యక్తం సోషల్ మీడియా కన్వీనర్ సతీష్



ఆత్మకూర్(ఎం) జులై 18 (జనంసాక్షి) ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన ఏక కాలంలో 2లక్షల పంట రుణమాఫీని అమలు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల గొంతుక అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మరియు క్యాబినెట్ మంత్రులకు శాసనసభ్యులకు పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ కృతజ్ఞతలు తెలిపారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి రైతుల రాజ్యం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నం అని అన్నారు.

## చలో ఇందిరా పార్క్ మహా ధర్నా విజయవంతం చేయాలి

### యువమోర్చా నాయకులు




నల్గొండటౌన్, జులై 18(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై చలో ఇందిరా పార్క్20 న జరగబోయే బీజేవైఎం నిరుద్యోగ మహా ధర్నాను విజయవంతం చేయాలని నల్లగొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధంగానే ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల మొండి చేయి చూపిస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి బీజేవైఎం రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల పక్షాన నిలబడి ఎన్నో ఉద్యమాలు చేస్తూ ఉన్నది, అనేకమంది యువమోర్చా కార్యకర్తలను అరెస్టులు మరియు కేసుల పాలు చేసినా కూడా ఉద్యమాన్ని నడిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి,గరిషే నరేష్ బీజేవైఎం నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్, సట్టుసాయి, చింతల సందీప్, జానపల శివ, బోమెరా వెంకన్న కార్యదర్శులు బుడగ భరత్, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి ,చిట్యాల గోపిరెడ్డి , వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీల కోసం దరఖాస్తు చేసుకోండి ఎంపిడిఓ మంజుల



కొండమల్లేపల్లి జులై 18 జనం సాక్షి :
ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనకు సంబంధించి గుర్రంపోడ్ మండల ప్రజలు అప్లికేషన్ చేసుకొని ఉండి కరెంట్ బిల్లులు జీరో రానివారు మరియు గ్యాస్ సబ్సిడీ రానివారు ప్రజా పాలనా రశీదు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు స్లిప్,గ్యాస్ బుక్ మరియు బాండ్ ల జిరాక్స్ తీసుకొని గుర్రంపోడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అప్లికేషన్ అప్డేషన్ చేసుకోగలరని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.మంజుల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమేష్ జన్మదిన వేడుకలు

రామన్నపేట, జూలై 18 (జనంసాక్షి)
పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకు లు రాయిని రమేష్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక సుభాష్ సెంటర్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా ఎస్సీ, బీసీ కాలనీ వాసులకు క్రికెట్ కిట్లు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, గుత్త నర్సిరెడ్డి, బత్తుల కృష్ణ, ఆకవరపు మధుబాబు, పూస బాల నరసయ్య, మహమ్మద్ నాసర్, కేశవదాసు వెంకటేశం మండల నాయకులు జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, మోటె రమేష్, మహమ్మద్ అక్రం, నంద్యాల బిక్షం రెడ్డి, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, గురు శివ, మొహమ్మద్ మహబూబ్ అలీ, లవణం సాయి, మహమ్మద్ అజార్, శ్రీకాంత్, మొహమ్మద్ రిజ్వాన్ , లెంకల ప్రవీణ్, చింతల కృష్ణ, గాదే సురేష్, సొల్లేటి పాండురంగ చారి, నందకుమార్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## మరో అవకాశం

**గృహ జ్యోతి మరియు మహాలక్ష్మి పథకానికి అర్హుల నుండి దరఖాస్తు స్వీకరణ.**

**తేది 28.12. 2023 నుండి 06.01.2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన ఫిర్యాదుల దరఖాస్తుల స్వీకరణ..**







దేవరకొండ జనం సాక్షి జులై 18
గృహజ్యోతి పథకము ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు మరియు మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత కలిగి ఉండి మంజూరి కాని వాళ్లు మండల ప్రజా పరిషత్తు కార్యాలయము దేవరకొండ యందు నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవ కేంద్రము యందు మంజూరి కొరకు ఎడిట్ చేయించుకోవాలని దేవరకొండ ఎంపీడీవో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు,రేషన్ కార్డు,చివరి నెల కరెంట్ బిల్లు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని కోరారు.మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరి కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు,రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు,రేషన్ కార్డు ఎల్పిజి ఐడి నంబరు ఉన్న గ్యాస్ పాసు పుస్తకము మరియు గ్యాస్ బాండు పేపర్ జిరాక్స్ కాపీలు తీసుకురావాలని అన్నారు.పైన తెలిపిన పత్రాలతో పాటు దరఖాస్తు చేసుకున్న వారి మొబైల్ తీసుకురావాలని,ఆ మొబైల్ కు ఓటిపి వస్తుందని,అట్టి ఓటిపి నంబర్ ద్వారా ప్రజాపాలన పోర్టల్ యందు దరఖాస్తు చేసుకున్న పథకం మంజూరీ కొరకు వివరములు ఎడిట్ చేసి అప్లోడ్ చేయబడతాయని అన్నారు.

## హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం..

## గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై సి.బి.ఐ చేత విచారణ జరిపించాలి..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి..

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు.. సంకినేని వెంకటేశ్వరరావు

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..



తుంగతుర్తి జులై 18 (జనం సాక్షి) గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి కిషోర్ రెడ్డి లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం పెరిగిందని దీంతో ఎంపీ ఎలక్షన్లలో ఎనిమిది ఎంపీ సీట్లు గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతోపాటు 423 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వాటిని అమలుపరచడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వర్షాకాలం మొదలైన రైతులకు పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు రేషన్ కార్డును కుటుంబం గా పరిగణించి రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమే అని అన్నారు. పాసుబుక్ ఆధారంగా 2 లక్షల లోపు రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని కోరారు కెసిఆర్ ప్రభుత్వం వ్యతిరేకత వల్లే ప్రజలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాలను తెలంగాణ ప్రజలు పొందలేకపోతున్నారని అన్నారు. రేషన్ కార్డు. రీ షెడ్యూల్ పేరుతో రైతుల రుణమాఫీ కి ఆంక్షలు విధించడం సబబు కాదన్నారు. రేషన్ కార్డుతో నిమిత్తం లేకుండా అర్హత గల ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ తప్పనిసరి చేయాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ధరణి వల్ల అనేకమంది రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి. నాయకులు కడియం రామచంద్రయ్య. చల్ల శ్రీలత రెడ్డి. ఓర్సు వేలంగి రాజు . మన్మధ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా. సలిగంటి వీరేంద్ర. అసెంబ్లీ కన్వీనర్ కాపు రవి. కర్నాటి కిషన్. గాజుల మహేందర్. దీన దయ తో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రుణ మాఫీతో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడి

## - రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం

## - సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు



హుజూర్ నగర్, జులై 18 (జనంసాక్షి):
రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీతో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడి సృష్టించిందని సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయలు 31 వేల కోట్ల రుణ మాఫీ చేయడం చారిత్రాత్మకం అన్నారు. రుణమాఫీ తో రాష్ట్రంలో 11.50 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు రైతుల పక్షపాతి, పేదల ప్రభుత్వము అని రుజువు చేసుకుందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణం మాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, రైతు సంఘం పట్టణ కార్యదర్శి మామిడి నరసయ్య పాల్గొన్నారు.



# ఘనంగా జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

దేవరకొండ జనం సాక్షి జులై 18
సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేశారు.జగదీశ్వర్ రెడ్డి మంచి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,కేతావత్ శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య, పొట్ట మురళి,ఇలియస్ పటేల్,రమావత్ తూలిసిరామ్, వాడిత్య బాలు,సత్తార్,పగిడిమర్రి నాగరాజు,పగిడిమర్రి సతీష్,చంద్రమౌళి, నజీర్,లెండల లాక్ష్మీకాంత్,జమిర్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయాలన్నదే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి లక్ష్యం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):



ప్రతి ఒక్కరూ ఉన్నంతలో తమకు తోచినంత సమాజ సేవ చేయాలన్నదే మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి లక్ష్యమని బీఆర్ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి అన్నారు.మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి జగదీష్ రెడ్డి చూపిన బాటలో నడుస్తూ రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఉపయోగపడి వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు.సుమారు 50 మంది యువకులు రక్తదానం చేయగా బ్రైట్ ఫ్యూచర్ స్వచ్ఛంద సంస్థకు అప్పగించామన్నారు.వారు ఈ రక్తాన్ని ఆపదలో ఉన్నవారికి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మట్ట రాజు యాదవ్, దేశగాని శ్రీనివాస్, ఎలుగురి రాంబాబు, రాము, ప్రవీణ్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, కేక్కిరేణి శివ, ప్రభాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ద్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

## డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు చిన్న భిన్నం..

## సీఐ శ్రీను నాయక్. ఎస్సై ఏడుకొండలు...

తుంగతుర్తి జులై 18 (జనం సాక్షి)



డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ .ఎస్సై ఏడుకొండలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా సమాజానికి పనికిరాకుండా పోతారని అన్నారు. ఎవరైనా సరే డ్రగ్స్ తీసుకున్న, విక్రయించిన నిల్వ ఉంచుకున్న శిక్షలు తప్పవని అన్నారు. ప్రస్తుతం యువత డ్రగ్స్ కు అలవాటు పడ్డారని ఇలా వాడుతూ దొరికితే జీవితంలో ప్రభుత్వ ఉద్యోగానికి పనికి రాకుండా అవుతున్నారని అందుకు డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు సేవించడం ద్వారా అనారోగ్య సమస్యలతో పాటు విలువైన జీవితం అంధకారం కానుందని హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థులు, యువత భాగస్వాముల కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడువాయిలో తగ్గుముఖం పట్టిన విషజ్వరాలు

మునగాల, జూలై 18(జనంసాక్షి):




మండలంలోని తాడువాయిలో గత పక్షం రోజులుగా విషజ్వరాలు ప్రబలి పలువురు గ్రామస్తులు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండడంతో రేపాల పీహెచ్సీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలు అందిస్తున్నారు. దీంతో విషజ్వరాలు తగ్గుముఖం పట్టాయి. గురువారం వైద్య శిబిరంలో 37 మంది తమ పేర్లు నమోదు చేసుకోగా ఒకరికి జ్వరం సోకినట్లు గుర్తించామని, ప్రస్తుతం 12 మంది జ్వరంతో బాధపడుతున్నారని, ప్రస్తుతం 8 మంది డెంగ్యూ పాజిటివ్ తో ఉన్నారని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం తెలిపారు. తాడువాయిలో వైద్యసేవలు అందిస్తున్న సిబ్బందిని గ్రామంలోని పలువురు అభినందించారు. గ్రామంలోని పలు గృహాలలో అనారోగ్యంగా బాధపడుతున్న వారి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబిరంలో పల్లె దవఖాన వైద్యురాలు డాక్టర్ వైష్ణవి, డాక్టర్ వినయ్ కుమార్, పీహెచ్ఎన్ శారద, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, కొర్ర లింగయ్య, ఏఎన్ఎంలు సంగెపు సుచరిత, మమత, నరసమ్మ, లలిత, ఆశావర్కర్లు మరియమ్మ, మయూరి, నాగమణి, రమణ, మాణిక్యమ్మలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం చారిత్రక నిర్ణయం..

## రేవంత్, ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

















మునగాల, జూలై 18(జనంసాక్షి):
మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రైతు ఋణాల మాఫీ, రైతు సంబరాల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మండవ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ హై స్కూల్ కలకోవ మాజీ విద్యాకమిటీ చైర్మన్ పనస పెద్ద శీను, వడిగ కనకయ్య, మండవ అరుణ, వడిగ రమేష్, మండవ లక్ష్మీనారాయణ, మండవ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులు తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల మండల పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కంట్లమయ్య. ఇన్చార్జి ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్. వ్యవసాయ అధికారి బాలకృష్ణ. మండల పార్టీ అధ్యక్షుడు దొంగారి గోవర్ధన్. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. నాయకులు ఓరుగంటి సత్యనారాయణ. తిరుమల ప్రగడ కిషన్ రావు. ఉప్పుల రాంబాబు. అజయ్ కుమార్. కొండరాజు. శంకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

కిసాన్ సెల్ ఆధ్వర్యంలో

మునగాల మండల రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిల హామీ మేరకు తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, ఎలక నరేందర్ రెడ్డి, మాతంగి బసవయ్య, ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల శ్రీను, మట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి, జె. వెంకటేశ్వర్లు, కాలే సామేలు, పిచ్చయ్య, జె. శ్రీను, సతీష్ రెడ్డి, మునగాల మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, శెట్టి గిరి, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ డబ్బులు నేరుగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా దేవరకొండ మండలంలోని కొండభిమాన పల్లి గ్రామ రైతు వేదిక వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ

రైతు రుణమాఫీ తో సంబరాలు అంబరాన్ని అంటాయి, పల్లె పల్లెల్లో జై రేవంత్ రెడ్డి అని నినాదంతో మారుమోగాయి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతు రుణమాఫీ చేయడంతో రైతు కలలో ఆనందం తో పొంగిపోయాయి, మర్రిగూడ మండల కేంద్రంలో రైతులు కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శీను, మాజీ జెడ్పీటిసి మేతిరి యాదయ్య, వెంకటంపేట బాలయ్య, అయితగోని జంగయ్య, మాజీ సర్పంచులు కొట్టం రమేష్ యాదవ్, రవి, అయితగోని జంగయ్య, ఉడుగు అంజయ్య, పగడాల లింగయ్య, జమ్ముల వెంకటయ్య, దేరంగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు,

చింతలపాలెం

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య మంత్రి వర్యులు ఏ.రేవంత్ రెడ్డి చే రుణమాఫీ లాంచనంగా ప్రారంభము జరిగింది మరియు లబ్ధిదారు లతో ముఖాముఖి మాట్లాడారు. ఈ మొదటి విడత లక్ష ఋణ మాఫీ లో చింతలపాలెం మండలం లో 1265 మంది లబ్ది పొందారు. ఇట్టి కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్- సురేందర్ రెడ్డి,ఎంపీడీవో పవన్ కుమార్,అగ్రికల్చర్ ఆఫీసర్ (ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ ) దేవా ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్,ఏఈఓ లు షేక్ రియాజ్, సంధ్య,సునీత,పంచాయతీ కార్యదర్శి సైదులు,పిఎసిఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి,వివిధ హెూదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు,మండల రైతులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

మర్రిగూడ

రైతు రుణమాఫీ సంబరాలు మర్రిగూడ మండల కేంద్రంలో గురువారం రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు రుణమాఫీ సంబరాలు గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి హేమలత , ఏఈఓలు విజయ్ కుమార్ , శ్రీలత , పావని , సుజాత , ధరణి , జ్యోతి , ప్రియాంక , సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మర్రిగూడ బ్రాంచ్ మేనేజర్ వీరాంజనేయులు , యూనియన్ బ్యాంక్ శివన్నగూడ బ్రాంచ్ మేనేజర్ సురేందర్ బాబు , %ూాజూ% చైర్మన్ మర్రిగూడ యాదయ్య , %ఖీూజూ% చైర్మన్ శివన్నగూడ బలం నరసింహ మరియు ప్రజా ప్రతినిధులు మరియు మర్రిగూడ మండల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అనాజీ పూర్ లో భువనగిరి రూరల్

భువనగిరి మండలం లోని అనాజీ పూర్ రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాలను నిర్వహించడం జరిగింది.రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్సు(దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడి వారు తీసుకున్నటువంటి రుణాల వివరాలు, వారికి ఉన్నటువంటి వ్యవసాయ సాగు భూమి వివరాలు, కుటుంబ స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో లక్ష రూపాయలు వరకు ఉన్నటువంటి వ్యవసాయ రుణాలను మాఫీ జమచేయడం జరిగింది. మండల వ్యాప్తంగా మొదటి విడతలో 3100 మంది రైతులు లబ్ధిపొందారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రామచంద్రారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్మినేటి కృష్ణారెడ్డి,మాజీ జడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య, జిల్లా నాయకులు రావి సురేష్ రెడ్డి, నాగిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ చుక్క స్వామి , గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కర్ణాకర్, అనాజీ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



నల్గొండ,
తెలంగాణ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో నలగొండ మండలం పెద్దసూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా రుణ మాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి గిరి,మాజీ ఎంపిటిసి పెండెం రత్నమాల పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి,సూదిరెడ్డి నర్సిరెడ్డి,తంతనపల్లి రామలింగయ్య,నరేష్, పురుషోత్తం,ప్రవీణ్, ఆంజనేయులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేయడం పట్ల ఘనంగా సంబరాలు

**- రైతులకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**

**- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**హుజూర్ నగర్, జులై 18 (జనంసాక్షి):**
రైతు రుణమాఫీ చేయడం పట్ల హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు రెండు లక్షల రుణమాఫీ మొదలుపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో హుజూర్ నగర్ ప్రాంతంలో రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ లో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ల చిత్రపటాలకు ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు యరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఉన్న లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి ఆపసోపాలు పడి రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి అధోగతి పాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒకే విడతలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ఎన్నడూ కాంగ్రెస్ పార్టీ తప్పదని, రైతులకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అవుతుందని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, రైతు సోదరులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు:ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్



అనంతగిరి జనంసాక్షి
మెగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు సాధించాలని కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు.మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని లక్కవరం గ్రామ శివారులోని ఎస్.కె నాజర్ సుమారు 10ఎకరాల 20కుంటలు వ్యవసాయ భూమిలో గురువారం ఆయన ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.అదనపు ఆదాయాన్ని పొందేందుకు అంతర పంటలుగా కోకో పంట,నాటు కోళ్ళ,సీడ్ ఫామ్, కూరగాయలు, బంతి, మిర్చి, కందులు, పత్తి,పెసర, వేరు శనగ, బొప్పాయి రకరకాల పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. పశుగ్రాసం పెంచుకొని పాడి గేదెలు,గొర్రెలు,మేకలు పెంపకం చేపట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఆయిల్ ఫామ్ రైతులకు బిందు సేద్యం రాయితీపై లభిస్తుందని బ్యాంకు రుణాలు అందిస్తామని,ఎరువులు,అంతర్ పంటల యజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు సంవత్సరానికి రూ.4,200 చొప్పున 4 సంవత్సరాలు రాయితీ ఇస్తుంది.మొదటి నాలుగు సంవత్సరాలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సాహకం అందజేస్తుందని తెలిపారు. పంటకు 3వ సంవత్సరం పూర్తి అయిన తర్వాత రైతులకు 4వ సంవత్సరంలో ఎకరాకు రూ.60 వేల ఆదాయం, 5వ సంవత్సరం లో రూ.ఒక లక్ష ఆదాయం,ఆ తర్వాత సంవత్సరం నుంచి ఎకరాకు నికరంగా లక్షన్నర ఆదాయం వస్తుందని,90% సబ్సిడీతో డ్రిప్పు లభిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్ 8187897058 ను సంప్రదించగలరని వారు పేర్కొన్నారు. ఇట్టి పంటకు కూలి ఖర్చులు తక్కువ,కోతుల బెడద ఉండదని వారు తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు,ప్రభుత్వం కేటాయించిన కంపెనీ వారే విక్రయిస్తారని వారు పేర్కొన్నారు.అనంతరం రైతులకు రైతు డైరీ ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యా నవన అధికారి రవి నాయక్,కోదాడ డివిజన్ పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ అధికారి వెంకటేష్,మండల ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపల్లి నరేష్,గ్రామ పెద్దలు బుర్రాపుల్లారెడ్డి, బుర్రానరసింహారెడ్డి, కబీర్‌సాహెబ్, బాబు నాయక్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టి,బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్స్, బట్టలు, దుప్పట్లు ఇవ్వాలి

**జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో ఆఫీస్ల ముట్టడి కి ఎస్ఎఫ్ఐ పిలుపు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**




నల్గొండటౌన్, జులై 18(జనంసాక్షి)
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండి చదువు కుంటున్న నిరుపేద కుటుంబా విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడువు స్తున్నా ఇప్పటివరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు తాటికమ్మలపై రాయలనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు విలయా తాండవం చేస్తుంటే వ్యవసాయానికి పెట్టుబడి లేక నిరుపేద కుంటుబాలు ఇబ్బందులు పడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ హాస్టల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పిల్లలను తీసుకొని వచ్చి హాస్టల్లో వేసిన తల్లిదండ్రులను విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. నల్లగొండలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ హాస్టల్స్ లో సుమారు 12000 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. తక్షణమే నల్లగొండ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో సంక్షేమ హాస్టల్ విద్యార్థులను పట్టించుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని పడుతుందని హెచ్చరించారు. సోమవారం వరకు హాస్టల్ విద్యార్థులకు అందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీస్ లో ముందు నిరాహార దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య,ముస్కు రవిందర్,చందు పావని, మౌనిక,అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**వంతెన నిర్మించి ఏడు సంవత్సరాలు.. కానీ ప్రారంభం ఎప్పుడు...**

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**



రామన్నపేట, జులై 18 (జనంసాక్షి)
మండలంలోని కక్కిరేణి గ్రామంలో అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై నిర్వహించిన సిపియం పోరుయాత్ర సందర్భంగా గ్రామ శాఖ నాయకులతో కలసి గురువారం గ్రామంలో పలు వీదులు పరిశీలన చేసి సర్వే నిర్వహచారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కక్కిరేణి నుండి రామన్నపేట,మాండ్ర, పిల్లిగూడెం మరియు అక్కేనపల్లి,ఎన్నారం వెళ్ళే రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. కక్కిరేణి నుండి రామన్నపేట వరకు బిటి రోడ్డు ద్వంసమయి ఆర్.టి.సి బస్సు సర్వీసు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు.నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాసిరకం పనులతో మెట్లు,రీలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నీటి ట్యాంకు శుద్ధి చేయాలన్నా చేయలేని పరిస్థితి అదేవిదంగా 8వ వార్డులో రెండో సారి సిసి వేసిన మళ్ళీ రోడ్డుపై మురుగు నీరు నిలిచి దోమల విహారంతో పరిసర గృహాల వారు రోగాల భారిన పడాల్సిన దుస్థితి ఏర్పడింది.2017 సం,, కోటి తొంబై లక్షలతో నిర్మించిన అసీఫ్ నహర్ కాల్వపై వంతెన 7 సం.పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. అంగన్ వాడీలకు సొంత భవనాలు లేక ఇతర భవనాల్లో కాలమెల్లదీస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం లోపించి పరిపాలన పడకేసిందని వెంటనే అధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు వేముల సైదులు,శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య నాయకులు శివ కుమార్,సురేష్, పూలమ్మ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెల్లచెరువు మండల భవన నిర్మాణ కార్మికుల సమావేశం

**సిఐటియు అనుబంధ సంస్థ**



మేళ్లచెరువు ( జనం సాక్షి )
మేళ్లచెరువు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మేళ్లచెరువు మండలంలోని అన్ని రకాల భవన నిర్మాణ కార్మికులకు అన్ని విధాలుగా, అన్నివేళలా వారిని ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా ప్రయత్నం చేస్తానని ఈ సమావేశంలో తెలిపారు మరియు త్వరలోనే మేళ్లచెరువు మండలంలోని రామాపురం ,వేపల మాదారం, మేళ్లచెరువు గ్రామాలకు కమిటీలు వేస్తామని ఇందుమూలముగా తెలిపారు మరియు 60 సంవత్సరములు దాటిన కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల చదువుకునే పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అలాగే ప్రతి కార్మికుడు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని, చేసుకోని ఎడల ఏ పథకాలు వర్తించవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల కార్యదర్శి ధరావత్ శీను, మండల కన్వీనర్ మహిళా సంఘం బాణావతి పార్వతి మరియు భూక్య తిరుపతి, గంగరాజు, సైదులు, ఠాగూర్, నాగరాజు, రాము, నాగు, నరసింహారావు, శ్రీను,రామకృష్ణ, ఇమాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల( జనంసాక్షి)
. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత,మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో కేక్ కట్ చేసి,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎంపీపీ సైదులు,మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గుర్రం మార్కండేయ,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,బిఆర్ఎస్ నాయకులు,రాపోలు నవీన్,సుందరయ్య,సుదర్శన్, పిచ్చిరెడ్డి,రవీందర్, రాజేష్,రామస్వామి,వెంకన్న, భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీ సంబురాలు

మేళ్లచెరువు (జనం సాక్షి న్యూస్ )
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకోసం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న రైతు రుణ మాఫీ కార్యక్రమం గురువారం రామాపురం రైతు వేదికలో అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ఇందులో బుధవారం లక్ష రూపాయల లోపు ఉన్న రుణాలను ఒకే విడుతలో నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడంతో రైతులు సంబురాలు జరుపుకున్నారు.మొదటి విడుత రుణమాఫిలో భాగంగా మండల వ్యాప్తంగా మొత్తం 2127మంది రైతులు రుణ విముక్తులయ్యారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి పద్మ, తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ ఆస్గర్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఎంపిఓ గోపి, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు వీరనాగరాజు, అన్నపూర్ణ, దుర్గ భవాని, పంచాయతీ కార్యదర్శులువెంకటేశ్వర్లు, నాగేంద్ర బాబు, శ్రీనివాస్ రావు, రాజశేఖర్, మండల రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతుంది పల్లా నరసింహారెడ్డి



కొండమల్లేపల్లి జూలై 18 జనం సాక్షి :
సిపిఐ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటూ కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ్ రెడ్డి పేర్కొన్నారు గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చెన్నారంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు చారిత్రక ఉద్యమాలు చేసిన ఘనమైన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందన్నారు కమ్యూనిస్టులు లేని పోరాటాలను ఊహించలేమని రాష్ట్రంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటం దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు ఆ పోరాటంలో వేలమంది కమ్యూనిస్టు యోధులు తమ ప్రాణాలు త్యాగం చేశారని, పోరాటంతో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర సీపీఐదని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తోందన్నారు ప్రధాని మోదీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెడుతున్నారని విమర్శించారు బీజేపీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య ఘర్షణలను ప్రేరేపిస్తోందన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరా చారి, వీరస్వామి, ధర్మయ్య, ఇద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26,27,28 లలో చలో హైదరాబాద్

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పిలుపు



నేరేడుచర్ల జులై 18( జనంసాక్షి) :
తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26 27 28 న హైదరాబాద్ లో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని జిల్లా ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు కూకుంట్ల లాలయ్య కోరారు. నేరేడుచర్ల పట్టణంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ సభ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యొక్క హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉన్నది అని చెప్పారు. ఇటీవల గాయపడిన ఇంజమూరు మధుకు రాష్ట్ర ఆర్థిక సాయం కుటుంబ భరోసా నిధి నుండి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి జిల్లా కోశాధికారి బండారు లాలూ జిల్లా కుటుంబ ఇన్చార్జి గొట్టం రవి జిల్లా మీడియా ఇన్చార్జి నగేష్ చేపూరి లక్ష్మణరావు, సూర్యాపేట జిల్లా సలహాదారు ఉద్దోజు శ్రీనివాసచారి మండల గౌరవ అధ్యక్షులు చందమల్ల శ్రీరాములు, మండల అధ్యక్షులు ఇంజామూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి పంగ బుచ్చిబాబు,మండల ఫోటోగ్రాఫర్లు రవి,చరణ్, సందీప్, గౌస్,లతీఫ్, మహేష్, రాజేష్, నీలా సందీప్, సురేష్, బెంజిమెన్,మధు, మరియు హుజూర్నగర్ ఫోటోగ్రాఫర్లు కృష్ణ,జాన్,హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది: షేక్ ఇస్మాయిల్



కొండమల్లేపల్లి జులై 18 జనం సాక్షి : తెలంగాణ విద్యార్థులను, యువతను, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెలలోనే రైతు బంధు, రైతు భరోసా పథకం కింద రైతులకు ఇవ్వాల్సిన సుమారు రూ. 11,500 కోట్ల డబ్బులు ఇవ్వకుండా ఆపి ఇప్పుడు కేవలం రూ. 7,000 కోట్లు రైతు రుణమాఫీ ఇస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం బాధా కరం అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తామని హామీలు కురిపించి అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీలను మరిచారాని విమర్శించారు విద్యార్థి లోకం పరీక్షల కోసం మరి కొంత సమయం కేటాయించాలని కోరుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సు కోసం ఎంతో త్యాగం చేసి రైతుల దీవెనలు అందుకున్నారని రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు భీమా రైతులు సగౌరవంగా తల ఎత్తుకునేలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంలో విఫలం చెందిందన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు జాగ్రత్తగా హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చలమంద రాజు

నేరేడుచర్ల జులై 18( జనంసాక్షి):
యువత చెడు వ్యసనాలు బారిన పడొద్దు అని,యువత లోన్ యాప్ లకు,దూరంగా ఉండాలని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చర మందరాజు అన్నారు. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు నేటి సమాజంపై ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ సైబర్ క్రైమ్, గంజాయి, మద్యం మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. వీటిపై జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉన్నదని. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని, చక్కగా చదువుకొని భవిష్యత్తు కు బంగారు బాటలు నిర్మించుకోవాలని దేశం గర్వించే పౌరులుగా తయారు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రవీందర్ కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య,వనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రివెరిఫికేషన్ తో పదిలో, పది పాయింట్లు సాధించిన శ్రీవాణి విద్యార్థి

**మార్చి ఫలితాలలో కౌంటింగ్ తప్పిదంతో పది జీపీఏ కోల్పోయిన విద్యార్థి సంజయ్**

**అప్పటి ఫలితాలలో తెలుగులో 8 పాయింట్లు రాగా ప్రస్తుత రీ వెరిఫికేషన్ లో 10 పాయింట్లు**



నేరేడుచర్ల (జనంసాక్షి):
పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన సమయంలో పరీక్ష పత్రం దిద్దిన ఉపాధ్యాయుని అజాగ్రత్తతో తెలుగులో పది పాయింట్లు రావలసిన విద్యార్థికి 8 పాయింట్లు రావడంతో స్టేట్ ఫస్ట్ ర్యాంకును కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థి పర్వతం.సంజయ్ , మార్చి పదవ తరగతి ఫలితాలలో అన్ని సబ్జెక్టులలో పదికి 10 జిపిఏ సాధించిన తెలుగులో మాత్రం 8 పాయింట్లు సాధించడంతో మొత్తంగా 9.7 జిపిఎ సాధించాడు. ఫలితాలు విడుదల అయినప్పటి నుండి తన మార్కుల పట్ల అసంతృప్తితో ఉండి రీ వెరిఫికేషన్కు అప్లై చేసుకోగా తెలుగులో కౌంటింగ్ తప్పిదంతో రాత పరీక్షలో 80 మార్కులకు 77 మార్కులు రావాల్సి ఉండగా, కేవలం 57 మార్కులు మాత్రమే వేశారు. నేడు %బూజ% పరీక్షల విభాగం నుంచి వెలువడిన రివెరిఫికేషన్ ఫలితంలో తెలుగులో పదికి పది జీపీఏ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొనతం సీతారాంరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ఫలితంతో తమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ తో స్టేట్ ర్యాంకులు సాధించారని తెలిపారు. పది పాయింట్లు సాధించిన విద్యార్థి సంజయ్ కి పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# మురికి కాలువల నిర్మాణం చేపట్టాలి

## ప్రజావాణిలో సిపిఎం వినతి



నల్గొండటౌన్, జులై 18(జనంసాక్షి)
11వ వార్డు అర్బన్ కాలనీలో మురికి కాలువలు లేకపోవడం వలన మురికి గుంటలు ఏర్పడి దోమలు పెరిగాయని వెంటనే మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు. గురువారం 11వ వార్డు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ వార్డు కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి ప్రత్యేక అధికారి జ్యోతి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అర్బన్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేసి డ్రైనేజీ నిర్మించకుండా వదిలేయడం ద్వారా ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు రోడ్లమీద పారడం గుంతలు ఏర్పడి దోమలు పెరిగి తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మాణం చేసిన ప్రాంతాలలో మురికి కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరారు. పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ ,శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, సభ్యులు దండెంపల్లి మారయ్య, పల్లె నగేష్, కాలనీవాసులు కోరే అంజయ్య, సంతోష్ కుమార్, పద్మ ,వెంకట్ రెడ్డి, సామెల్, బిక్షమయ్య,ఇడిగోటి జగన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పూడిక పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండటౌన్, జులై 18(జనంసాక్షి)
నల్లగొండ పట్టణం 36 వార్డు లో డ్రైనేజీ లో చెత్త, బాటిల్ లు వేసి డ్రైనేజీ నిండేలా చేయడం జరిగింది. నేడు మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పూడిక పనులు దగ్గరుండి పరిశీలించిన నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వారితో పాటు కౌన్సిలర్ లు ఇబ్రహీం మరియు ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్ బాబు మరియు వార్డ్ ప్రజలు తదితరులు ఫాల్గున్నారు.



జనంసాక్షి

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## 43వ వార్డులో కేక్ కట్ చేసిన మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది నల్లకుంట్ల అయోధ్య, నిమ్మనగొట్టి వెంకన్న, వెంకటయ్య, శంకర్,బాలు, రవి, బాలయ్య సారంగుల శ్రీనివాస్, వాడపల్లి గురువయ్య,జానీ, ప్రమీల, రోజా, రేణుక జ్యోతి, లక్ష్మీ, రత్నమాల,నిర్మల, రాజేశ్వరి, కుంచం కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాను అభివృద్ధిలో రోల్ మోడల్ గా చేసిన ఘనత మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ప్రజలు అభివృద్ధిని ఆశీర్వదించి మరోసారి మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్ తాహెర్ పాషా, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల జానీ యాదవ్, బొడ్డు దుర్గయ్య,మచ్చ రాము,గుంజ శ్రీను, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించిన సబ్ఇన్స్పెక్టర్

చింతలపాలెం (జనంసాక్షి) : సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు చింతలపాలెం సబ్ఇన్స్పెక్టర్ ఎ.సైదిరెడ్డి విద్యార్థులకు మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే నష్టాల గురించి మరియు చట్ట పరమైన చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది,యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉంటే జీవితంలో ముందుకు వెళ్ల గలరని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ఎంవీఐ జిలాని

కోదాడ రూరల్, జులై 18(జనం సాక్షి)
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోదాడ ఎం వీ ఐ జిలాని. మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోక్ లు అన్నారు. గురువారం మై హోమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మై హోమ్ ఎస్టేట్లో వనమాహో త్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్ . భాస్కర్ ముత్యాలు విష్ణువర్ధన్ రావు బాలు ప్రవీణ. పోలీసులు.డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు ఆహ్వానం

### లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్



కోదాడ, జనం సాక్షి:
2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ వొకేషనల్ ద్వారా సర్టిఫికేట్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది అని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.తమ అకాడమీ లో కోర్సులు ల్యాండ్సర్వేయర్(6నెలలు) ,బ్యూటిషన్ (6నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్(12 నెలలు ) ,కోర్స్ కోర్సులకు విద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటిషన్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ , ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు అడ్మిషన్ల కి చివరి 30 వరకు వున్నదని పూర్తి సమాచారం కొరకు 9542107771 7981528312 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్, జూలై 18 (జనంసాక్షి):
బీఆర్ఎస్ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం హుజూర్ నగర్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా ఉన్న కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను వేలకోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన దేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు పచ్చిపాల ఉపేందర్, ములకలపల్లి రాంబాబు, అలీ, జడ అంజి,చంద్రమౌళి, కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి, పారేపల్లి నరసింహారావు, శ్రీనివాస చారి, లక్క వెంకన్న ,పంగ నరసింహారావు , మెరుగ గురవయ్య, జూలకంటి రామలక్ష్మమ్మ,ఆవుల గురవయ్య, గొబ్బి రాము,రత్న శ్రీ, చంద్రగిరి రాము తురక నరసింహారావు, సోమ పంగు రవి, దగడగోపి , కష్టాల రామకృష్ణ, సిగ సత్యనారాయణ, దుండిగల మల్లేష్, పల్లె సంతోష్ రెడ్డి, రాజు, వేముల వీరాంజి, వినాయకరావు, బాల సైదా, వేముల అఖిల్, తమ్మిశెట్టి జయరాం , కా రింగుల చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములను సేద్యం చేసుకుంటున్నా ప్రతి ఒక్క రైతుకు పట్టాలు ఇవ్వాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి

చింతలపాలెం (జనంసాక్షి )సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మేళ్లచెరువు మండలాల నిర్మాణ కౌన్సిల సమావేశం జరిగింది,ముఖ్యఅతిథి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీని ప్రతిష్ట పరుచుకొని ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి పేద ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.చింతలపాలెం,మేళ్లచెరువు లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, ఈనెల 18 నుంచే పంట రుణమాఫీ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కాకుండా ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు మరియు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక తెల్ల రేషన్ కార్డు,వికలాంగులు,వృద్ధాప్య,వితంతువులు పింఛను అందించలేదని దాని ఫలితంగా నేటి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అనేకమంది లబ్ది



పొందకుండా నిరాశ గురవుతున్నారు,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి,చింతలపాలెం మండల కార్యదర్శి చింతిరాల రవి, మేళ్లచెరువు మండల కార్యదర్శి పాపిరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోటమ్మ,భీమిశెట్టి పద్మ,శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు,మేళ్లచెరువు శాఖ



కార్యదర్శి ఎలమంద, చిత్తలూరు వీరబాబు, అబ్దుల్ భాష,గోనె అంకయ్య,గంగారెడ్డి భద్రారెడ్డి,జియాలేద్దీన్,సత్యం,రామారావు, తాళ్లూరి శ్రీను,రామారావు,మంగయ్య, సైదులు,వెంకటరెడ్డి,లింగారెడ్డి,హైమావతి, సాయి దుర్గారావు,కృష్ణ,రామంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ సందర్భంగా రైతుల సంబరాలు..

## సీఎం , డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకాలు..

మధిర ఆర్.సి. జులై 18. (జనంసాక్షి)
రైతు రుణమాఫీ సందర్భంగా మండలంలో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు భారీగా రైతు రుణమాఫీ జరుగుతుండడంతో మండలంలో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మండలంలో పలు రైతు వేదికల వద్ద గురువారం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు ఘనంగా పాలాభిషేకాలు నిర్వహించారు.రుణమాఫీ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కల ఆదేశాల మేరకు మండలంలోని పలు రైతు వేదికల్లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండలంలోని మల్లారం గ్రామంలో రైతు రుణమాఫీ పై రైతు వేదికలో ప్రత్యేకంగా సీఎం, డిప్యూటీ సీఎం, రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కల ప్రసంగాల కోసం ప్రత్యేక టివి కార్యక్రమం ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారి కొంగర వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మల్లారంలో జరుగుతున్న రుణమాఫీ సంబరాల కార్యక్రమాలకు అధికారులు రైతులు కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారంతో ప్రారంభమైన రైతు రుణమాఫీ కార్యక్రమం ఆగస్టు 15 తో రుణమాఫీ కార్యక్రమం పూర్తికానున్నట్లు వారు తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టు కొన్నదని,సుమారు 30 వేల కోట్లకు పైగా రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేస్తున్నట్లు తెలిపారు.



ఇటీవల కాలంలో దేశంలో ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు అనే నామాన్ని సార్ధకం చేసిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ కార్యక్రమం పూర్తి చేస్తుందన్నారు. రుణమాఫీ సంబరాల్లో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మండలంలో ప్రతి గ్రామంలో పాల్గొన్నారు. గురువారం అధికారికంగా లక్ష లోపు రుణాలు ఉన్న రైతులు ఎకౌంట్లో రుణమాఫీ సొమ్ము జమ కావడంతో రైతుల్లో హర్షాభిరేఖాలు వ్యక్తమయ్యాయి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ కార్యక్రమం చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు మండలం మొత్తం మీద రైతు వేదికల వద్ద రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో అధికారులు, రైతులతో పాటు కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం

## రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు - నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్



ఖమ్మం బ్యూరో , జులై 18 (జనంసాక్షి):
రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేరుస్తుందని మరో మారు నిరూపించిందని తెలిపారు. 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కొట్ల రూపాయల అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పుల్లో ఉన్నా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ చేయడం ప్రజా ప్రభుత్వం లక్షణం కాదా అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశవ్యాప్తంగా 71 కోట్ల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ఉందని అలాంటిది చిన్న రాష్ట్రం అయిన తెలంగాణ లో 31 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి ప్రభుత్వం పై అక్కరకు రాని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తేవడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చూస్తుంటే బృహత్తర కార్యక్రమాలన్నీ ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దీమా వ్యక్తం చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన, రాహుల్ గాంధీ కి, సోనియా గాంధీకి , మల్లిఖార్జున్ ఖర్గెకు డైనమిక్ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మాత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగేటి శ్రీనివాసరెడ్డికి, ప్రజా ప్రతినిధులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీని సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయమని అన్నారు. ఇది కచ్చితంగా ప్రజా ప్రభుత్వమని రైతు సాధించిన విజయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో హర్షత్ రేఖాల వ్యక్తం అవుతున్నాయని, రైతులు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక కార్యక్రమం తర్వాత ఒక కార్యక్రమం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఉద్యోగ కల్పన క్యాలెండర్ విడుదల వంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో నెరవేర్చబోతున్నట్లు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీకి శ్రమించిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ,%వీఎ ¯% పాషా, గజ్జి సూర్యనారాయణ, బాణాల లక్ష్మణ్,ప్రతిభారెడ్డి, జ్యోతి, భవాని, పర్వత శ్రీను, బీరెడ్డీ రమేష్, కిలారి అనిల్,ఏలూరి రవికుమార్, బోజెడ్ల సత్యనారయణ, ముజాహిద్దిన్, వాసీమ్, అశ్వంత్, మునగాల కాంతారావు,భూక్యా సురేష్ నాయక్, బదేమియ, అమరనేని బాబురావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## అట్రాసిటీ కేసులలో పోలీసుల నిర్లిప్తత తగదు

### బానోతు బద్రు నాయక్

ఖమ్మం టౌన్, జూలై 18 (జనంసాక్షి) :ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసుల నిర్లిప్తత ఎంత మాత్రం తగదని ఇలాంటి కేసులలో సత్వరమే పోలీసులు స్పందించి , విచారణ నిర్వహించి నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం చేయాలి అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ అన్నారు. గురువారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం మే 28వ తేదీన కులం పేరుతో దూషించిన ఘటనపై అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. నిందితుడు సూర నరసింహా రావు బీ ఆర్ ఎస్ నాయ కుడు కావడం మూలానా రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తున్న కారణంగా అట్రాసిటీ కేసు పట్ల పోలీస్ అధికారులు ఉదాసినత వహిస్తున్నట్లు ఉందని ఆరోపించారు. అగ్రకుల అహంకారం అనే భావనతో కులం పేరుతో దూషించడం జరిగినట్లు తెలుస్తోంది వివరించారు.నేటికీ ఫిర్యాదు చేసి నెలన్నర గడుస్తున్న పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకపోవడం విచారకరం అన్నారు. అజ్మీరా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రఘునాథ పాలెం మండలంలోని కె.వి బంజర గ్రామంలో తాను గత నాలుగు సంవత్సరాల నుండి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నాన ని తెలిపారు. ఈ సంవత్సరం మే 28వ తారీకునా కరెంట్ ఏ ఈ పి .సతీష్ , లైన్ మెన్ జి .సురేష్ సూచనలతో తాను కొందరికి ఇళ్లకు వెళ్లి , కరెంట్ బిల్లులు చెల్లించాల్సిందిగా కోరినట్టు పేర్కొన్నారు. ఈ విషయంలో సూర నరసింహారావు అనే వ్యక్తి తన దగ్గరకు వచ్చి , తన తల్లి ఇంటి దగ్గర ఉండగా కరెంటు బిల్లు కట్టమని ఎందుకు చెప్పావు ? నువ్వు ఎవరు చెప్పడానికి అంటూ తనను కులం పేరుతో దూషించడమే కాకుండా నన్ను ఎందుకు తిడుతున్నావు అని ప్రశ్నించినందుకు భౌతిక దాడికి పాల్పడ్డాడు అని ఆరోపించారు .తనను ఎవరు ఏమి చేయలేరని , తనకు రాజకీయ నాయకులు తెలుసునని ... దూషించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు రఘునాథ పాలెం పోలీస్ లకు ఫిర్యాదు చేశానని , అయినా నిందితుడి పై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ విషయంపై జూన్ 18 న సిపి కు , జులై 9వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని తెలిపారు. వీరితోపాటు జాతీయ ఎస్టీ సంఘం కమిషన్ , రాష్ట్ర స్థాయిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తన కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వీరన్న నాయక్ , దేవళ్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాలు

బోనకల్, జులై 18 (జనంసాక్షి): బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాలనునిర్వహించడం జరిగింది.రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్సు(దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడి వారు తీసుకున్నటువంటి రుణాల వివరాలు, వారికి ఉన్నటువంటి వ్యవసాయ సాగు భూమి వివరాలు, కుటుంబ స్తితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో లక్ష రూపాయలు వరకు ఉన్నటువంటి వ్యవసాయ రుణాలను మాఫీ జమచేయడం జరిగింది.మండల వ్యాప్తంగా మొదటి విడతలో 3844 మంది రైతులు లబ్ధిపొందారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర)కొంగర వెంకటేశ్వరరావు , మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ది సరితా ,జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు , సహకార సంఘం చైర్మన్(కలకోట)కర్నాటి రామకోటేశ్వరరావు , వైస్ ఎమ్.పి.పి గుగులోత్ రమేష్ , గాలి దుర్గారావు , పైడిపల్లి కిషోర్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, ధారగాని కళ్యాణి, మరీదు త్రివేణి, మురికిపుడి తేజ, బద్దల కార్తిక్, నాగినేని నాగసాయి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.